విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ప్రజల తాగునీటి అవసరాలకు సాగర్ జలాలు.

- 12వ తేదికి ప్రకాశం జిల్లాలో ప్రవేశించనున్న సాగర్ నీరు.
- నిర్లక్ష్యం లేకుండా చెరువులు నింపుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్.

విశాలాంధ్ర ఒంగోలు : ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని చెరువుల్లో సాగర్ నీరు నింపే విషయంలో అధికారులు నిర్లక్ష్యం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. తాగునీటి చెరువుల్లో నీటిని నింపిన తర్వాత వాటి వినియోగం విషయంలో కూడా అధికారులు, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని మూడు లేదా నాలుగు నెలల పాటు నీరు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని మంత్రి సురేష్ కోరారు.

అందరి ఆరోగ్యం జగనన్న సురక్ష లక్ష్యం.

జగనన్న కిట్టు ఆరోగ్య అందజేస్తున్న సర్పంచ్ కటికల రిబ్కా.

విశాలాంధ్ర- వెలిగండ్ల: ప్రజలందరూ ఆరోగ్యమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గుడిపాటి పల్లి పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్పంచ్ కటికల రిభ్క చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాతపూడి సుకు మార్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని మీ ఇంటి వద్దకే డాక్టర్లను పిలిపించి అనేక రకాల వ్యాధులకు పరీక్షలు చేయించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు వైఎస్ఆర్ సీపీ నాయకులు కటికల వెంకటరత్న మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గొప్ప గొప్ప పథకాలు పెడుతూ ప్రజల మనసులు దోసుకుంటున్నారని ప్రజలం దరూ సుఖ సంతోషాలతో అష్ట ఆరోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలని ఆయన ఆకాంక్షని అన్నారు రాష్ట్రంలో అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను పాలకులుగా చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటరీలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంటపాత్రల సరఫరా

ఎంఈవో 1 శామ్యూల్ జాన్.

విశాలాంధ్ర-పుల్లలచెరువు: మండలంలో మధ్యాహ్న భోజనం జారుగు 57 పాఠశాల లకు ప్రభుత్వం వంట పాత్రలను సరఫరా చేసిందని ఎంఈవో 1 శామ్యూల్ జాన్ తెలిపారు. మండలంలోని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులను బట్టి ఐదు రకాల సైజులు గల వంటపాత్రలను ప్రభుత్వం సరఫరా చేసిందని, అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు రేపటి నుండి రెండు రోజులలో వంటపాత్రలను తీసుకెళ్లాలని ఆయన అన్నారు. వంటపాత్రలతో పాటు, పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేసిన స్పోర్ట్స్ కిట్స్‌ను కూడా తీసుకెళ్లాలని ఆయన తెలిపారు.

చంద్రగిరి ఎమ్మెల్యేని కలిసిన జెడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: విజయవాడ పట్టణంలోని చంద్రగిరి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని హనుమంతునిపాడు మండల జెడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ, దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆదివారం భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

వివాహ వేడుకల్లో డాక్టర్ ఉగ్ర.

విశాలాంధ్ర-పామూరు: చెన్నప్ప నాయుడు పల్లి ఖాదరవల్లి కుమారుని వివాహ వేడుకలు సోమ వారం వైభవముగా జరిగాయి. ఈ వేడుకల్లో కని గిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ ఖాజా రహమతుల్లా, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, ఇర్రి కోటిరెడ్డి, మెంటా నరసింహారావు, గొల్ల వీరబాబు, పోక వినోద్, మండ్ల రమణయ్యలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రజాప్రతినిధుల సమావేశంలో జి ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్ రెడ్డి.

విశాలాంధ్ర-పామూరు: విజయవాడ మున్సిపల్ స్టేడియంలో సోమవారం వైసీపీ ప్రజా ప్రతినిధుల సమావేశం జరిగింది. వేలాదిమంది ప్రజాప్రతి నిధులు పాల్గొన్న సమావేశంలో నియోజకవర్గ మహిళా నేతలైన కనిగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పులి శాంతి, హనుమంతునిపాడు ఎంపీపీ గాయం సావిత్రి తో కలసి పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫోటో ను చేతపట్టి సమావేశంలో పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన బాబుతో నేను

విశాలాంధ్ర దర్శి :- దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో బాబుతో నేను అంటూ చంద్రబాబు అక్రమ అరెస్టు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు.ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో.గ్రామ పార్టీ అధ్యక్షులు పుచ్చా అచ్చిరెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షులు కల్లూరి సుబ్బారావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ బత్తిన సుబ్బారావు, పార్టీ నాయకులు వర్రా కోటేశ్వరరావు, గర్నెపూడి ఇర్మియా, పార్టీ కార్యాలయ మేనేజర్ కోటి, మహిళలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సురక్ష ఓ ..వరం

ఎమ్మార్వో జ్వాల నరసింహారావు

విశాలాంధ్ర -కురిచేడు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి ఆరోగ్య సురక్ష ప్రజలందరికీ వరం లాంటిదని ఎమ్మార్వో జ్వాల నరసింహారావు అన్నారు. సోమవారం కురిచేడు మండలంలోని ఆవుల మంద పంచాయతీ గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ మధు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొనీ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు గ్రామ సచివాలయాల పరిధిలో నివసిస్తున్న ప్రజలకు రెవెన్యూ, పంచా యితీ కార్యాలయాల చుట్టూ తిరగ కుండా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను సత్వరంగా అధికారులు అందించారు. అలాగే మరొక బృహత్తర మైన ఆరోగ్య సురక్ష పథకం ఎంతోమందికి వైద్య సేవలు అందించి వైద్యం పట్ల ముందుగానే అవగాహన అవసరాలను గుర్తించటం ఉచితంగా వైద్యం, మందులు, అందిస్తూ ఎంతో మేలు చేకూర్చిన పథకంగా ప్రజల్లో ఆదరణ పొందింది. ఇంత వరకు ఏ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో ఈ విధమైన వైద్య శిబిరాలు నిర్వహించలేదు. అవకాశం ఉన్న అందరూ ఇది వినియోగించుకొని వైద్య పరంగా చైతన్యవంతులు కావాలని తద్వారా ఆరోగ్యవం తులుగా తయారయ్యి కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. స్థానిక డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష పథకం ఒక అమూల్యమైన ఆలోచన రూపకల్ప మని గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, సచివాల యం క్లినిక్ ఉన్నప్పటికీ కార్పొరేటర్ వైద్య సేవలు స్పెషలిస్ట్ డాక్టర్లతో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలందరికీ పరీక్షలు చేయ టం, వైద్య సేవలు అవసరమైన వారికి చికిత్స నిమిత్తం పెద్ద ఆస్పత్రికి రిఫర్ చేయడం ఉచితంగా మందులు ఇవ్వడం వంటి అనేక కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అలాగే ఐసిడిసి సంస్థ ద్వారా అంగన్వాడి కార్యకర్తలు పౌష్టిక ఆహారం గురించి సచివాల యాల పరిధిలో ఉన్న ప్రజలందరికీ అవగాహన కలిగించడం ద్వారా ఆరోగ్యవంత మైన సమాజాన్ని తయారు చేసుకోవచ్చు. ఆరోగ్య సురక్ష శిబిరంలో అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటు చేసిన అనేక రకాల పౌష్టిక ఆహారం వాడకం వాటి వల్ల ప్రయోజనాలు వివరిం చడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో వేటిలో పుష్కలంగా విటమిన్స్ లభిస్తాయి రకరకాల పిండి వంటలు తీసుకొచ్చి బాలింతలు గర్భిణీలు వృద్ధులు పిల్లలు తెలిపారు. అలాగే కూరగాయలు ఆకుకూరలు చిరుధాన్యాలైన జొన్న లతో, ప్రజలతో, కొర్రలతో, సాములు, మొలకెత్తిన విత్తనాలతో చేసిన పిండి పదార్థాలు చేసి ప్రజలకు చూపించటం అందరినీ ఆకట్టుకుంది. అలాగే ఎంపీడీవో పి.శంకర్రావు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష వల్ల మారుమూల ప్రాంతా ల్లో నివాసం ఉంటున్న ప్రజల సైతం వైద్య సేవలు అందించడా నికి అవకాశం కలుగుతుంది. ఈ శిబిరంలో నలుగురు నిష్ణాతులైన డాక్టర్లు వైద్య సిబ్బంది ఉంటుంది. వైద్య శిబిరం ఏర్పాటు చేయటానికి వారం రోజులు ముందు నుంచే ప్రతి ఇంటికి వాలంటీర్లు వైద్య సిబ్బంది వెళ్లి పరీక్షలు చేసి వైద్యం అవసరం ఉన్న వారిని నిష్ణాతులైన డాక్టర్లచే పరీక్షలు చేయటానికి ఈ శిబిరానికి తీసుకురావడం జరుగుతుంది పరీక్షలు చేసిన తరువాత వారికి వ్యాధిని గుర్తించి మందులు ఇవ్వ డం సచివాలయాలలోనే ఆ మందులు వ్యాధిగ్రస్తుడి కందే విధంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

ఈ వైద్య శిబిరంలో 339 మంది హాజరు కాగా, వారికి వివిధ రకాలైన పరీక్షలు, ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ గొట్టిపాటి వెంకటేశ్వర్లు భోజన సౌకర్యం కల్పించారు. కార్యక్రమ ంలో ఎంపీటీసీ వీరనారాయణమ్మ, సర్పంచి చలంచర్ల కావేరి, బాలకోటయ్య, రామయ్య, నలుగురు వైద్య నిపు ణులు, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి మూడుచక్రాల సైకిల్ అందచేసిన కలెక్టర్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలం అమ్మనబోలు గ్రామ నివాసి కొనికి లక్ష్మీరాజ్యం అనే దివ్యాంగురాలకు సోమవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ ఎస్ దినేష్ కుమార్ ఐ ఎ ఎస్ గారు మూడు చక్రాల సైకిలును ఉచితంగా అందజేశారు. దివ్యాంగు రాలు లక్ష్మీరాజ్యం తనకు మూడు చక్రాల వాహనం లేనందున తన దైనందిన కార్యక్రమాలకి తీవ్ర ఇబ్బంది పడుతున్నానని సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ గారికి వివరించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవలసినదిగా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి శ్రీమతి జి అర్చనకు సూచించారు. దీనితో ఆమె తమ శాఖ నుంచి మూడు చక్రాల సైకిల్‌ని సమకూర్చగా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా బాధితురాలుకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి టి రవికుమార్, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

27 వ రోజు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-గిద్దలూరు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ పట్టణంలోని క్లబ్ రోడ్డులో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో జరుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 27 వ రోజుకు చేరుకున్నాయి. చంద్రబాబు నాయుడుకు మద్దతుగా నియోజక వర్గంలోని కమ్మ సామాజిక వర్గానికి చెందిన టీడీపీ నాయకులు రిలే దీక్షలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలన చేస్తున్నాడని, ప్రజల పక్షాన పోరాడే చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేసిన జగన్ సర్కార్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, నియోజకవర్గంలో అశోక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలో తెలుగుదేశం గెలుపు కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కమ్మ సామాజిక వర్గ నాయకులు బోయపాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గని వెంకటటేశ్వర్లు, మాజీ సర్పంచ్ తాటికొండ వెంకటేశ్వర్లు, ఉలువల గాలయ్య,కాశయ్య,కర్ణం పెద్ద వెంకటేశ్వర్లు, రావూరి హరిదాసు, కర్ణం రామయ్య, కంభం మండల టీడీపీ అధ్యక్షులు తోట శ్రీను, రాచర్ల మండల టీడీపీ అధ్యక్షులు కటికే యోగానంద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రజకుల ఆత్మ గౌరవ మహాసభలను జయప్రదం చేయండి

కరపత్రాలు రజక ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు రాయల మాల కొండయ్య.

విశాలాంధ్ర -వెలిగండ్ల: ప్రకాశం జిల్లా రజక వృత్తిదారుల సంఘం ఆత్మగౌరమహాసభలను జయప్రదం చేయాలని జిల్లా వృత్తిదారుల సంఘం అధ్యక్షులు రాయల మాలకొండయ్య కోరారు. సోమవారం వెలిగండ్ల మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన రజకుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని, గ్రామాల్లో వందలాది కుటుంబాలు వృత్తిని నమ్ముకొని చాలీచాలని కూలి తీసుకుంటూ దుర్భర పరిస్థితు లను అనుభవిస్తున్నా నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో వృత్తి చేపిచ్చుకునే వారు కూడా పట్టణాలకు వలస వెళ్లడం జరిగిం దని, వృత్తినీ నమ్ముకొని జీవిస్తున్న రజకులు కూడా పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌గా, ఇంటి పని వారులుగా, చుట్టుపక్కల దొరుకుతున్న పనులు మీద నిమగ్నమై అరకొరగా బతికి జీవిస్తున్నారని వారన్నారు, కొద్దో గొప్పో గ్రామాన్ని కనిపెట్టుకొని వృత్తిచేస్తున్న వారికి దోబీ ఘాట్లు లేక, ఉన్న కరెంటు లేక, వాటర్ లేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి ప్రభుత్వం జోక్యం చేసుకొని సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, దోబీ ఘాట్లు నిర్మించాలని, అన్యాకాంతమైన చెరువులను కాపాడాలని, సామాజిక రక్షణ చట్టం చేయాలని, రజకులను కులం పేరుతో దూషించి నగం పేరుతో పిలిచే సంస్కృతి పోవాలని, మూడు నెలలకు ఒకసారి జరిగే కలెక్టరేట్ రివ్యూ మీటింగు పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, జిల్లాలో రజకులకు ఎక్కడ అన్యాయం జరిగినా సంఘం అండగా ఉండి పని చేస్తున్నదని ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ఒంగోలులో ఈనెల 15 తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఎల్బీజీ భవన్ లో (పోలేరమ్మ గుడి దగ్గర) జరిగే ఆరవ ఆత్మ గౌరవ మహాసభలకు జిల్లాలో అన్ని మండలాల్లో ఉన్న వృత్తి దారులు హాజరైజయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పెద కాశయ్య, బొప్పరాజు తిరుపాలు, రాయళ్ల బాలయ్య, బొప్పరాజు విజయ, కాకర్ల సుందర్రావు, బొప్పరాజు కాశయ్య, బోప్ప రాజుమురళి, బాబ్జి పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులు ఈ కేవైసీ పూర్తి

రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో

విశాలాంధ్ర తాళ్లూరు:- ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో సోమవారం క్షేత్ర పర్యటన సందర్భంగా రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్లో భాగంగా ఈ క్రాప్ పూర్తిచేసిన రైతులు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని లేనట్లయితే ప్రభుత్వ పథకాలు పొందడంలో నష్టపోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. 2023 వ సంవత్సరంలో 51 రకాల పంటలకు గాను 9153 మంది రైతులు తమ పేర్లను ఈ క్రాప్ ద్వారా నమోదు చేసుకున్నారని, ఇంకా నమోదు చేసుకోవలసిన వారు 3356 మంది ఉన్నారని వీరిలో 80 శాతం మంది ఈ కేవైసీ పూర్తి చేసుకున్నారని మిగిలిన వారు కూడా ఈ కేవైసీ పూర్తి చేసుకున్నట్లయితే ప్రభుత్వ పథకాలు పొందడంలో అర్హత సాధిస్తారని ఆయన తెలిపారు. ఇంకా ఈ కేవైసీ పూర్తి చేసుకోనటువంటి రైతులు ఓటిపి ద్వారా, వేలిముద్రల ద్వారా ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సర్వర్ ముగిసే లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు తమ గ్రామ పరిధిలో ఇంకా ఈ కేవైసీ లో మిగిలిపోయిన వారిని సర్వర్ ముగిసే లోపు పూర్తి చేసుకునేటట్లుగా ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాల గురవయ్య, ఏ ఈ ఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు అజ్మీర్, రైతులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ చోరీ చేసే యత్నంలో.. మోటార్ సైకిల్ అపహరణ

విశాలాంధ్ర -పీసీపల్లి: పీసీపల్లి మండలంలోని పెద అలవలపాడు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తుతెలియని దుండగులు ట్రాక్టర్ చోరీ చేసేందుకు ప్రయత్నించి చివరికి విఫలం అవడంతో టీవీఎస్ మోటార్ సైకిల్ ను దొంగలించిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద అలవలపాడు గ్రామానికి చెందిన చెన్నుపాటి నరసింహారావు అనే రైతుకు చెందిన ట్రాక్టర్ ఇంటికి సమీపంలో ఉంచాడు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు ఆ ట్రాక్టర్ ను రైతు ఇంటి వద్ద నుండి పెట్రోల్ బంక్ సమీపంలోకి తీసుకువచ్చారు అయితే ట్రాక్టర్ ముందు టైరు పగిలిపోవడంతో చేసేది లేక దుండగులు అక్కడే వదిలేసి పిసిపల్లి బస్టాండ్ సమీపంలోని వినుకొండ నరసయ్యకు చెందిన టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ ను అపహరించుకుపోయారు. తెల్లవారుజామున యధావిధిగా గొర్రెలకు మేతకు వెళ్లేందుకు నరసయ్య మోటార్ సైకిల్ కోసం వెతకగా కనిపించలేదు దీంతో గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దుండగులు ముందుగానే రెక్కీ నిర్వహించి చోరీ చేసే సమయంలో ఎవరికీ దొరకకుండా జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ ను చోరీ చేసిన వెంటనే కనిగిరి వైపు రాకుండా పిసీపల్లి వైపుకు వెళ్ళినట్లు సీసీ కెమెరాలు ఆధారంగా తెలుస్తోంది. ఎన్నడూ లేని విధంగా ఒకేరోజు రెండు వాహనాలు అపహరించుకుపోయేందుకు దుండగులు ప్రయత్నించడంతో గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారు. దీంతో పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కంభం: తెలుగుదేశం పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముత్తుముల. అశోక్ రెడ్డి కంభం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఓ మాధవ మూర్తి ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయిబాబా గుడి దగ్గర ప్రత్యేక ప్రార్థనలు జరిపించి. అశోక్ రెడ్డికి ఆయురారోగ్యాల ప్రసాదించాలని. చంద్రబాబు నాయుడు మీద అక్రమ కేసులు కొట్టివేయాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంభం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

ఓటమి భయంతోనే చంద్రబాబుపై కేసులు

-27వ రోజు నిరసన దీక్షల్లో ఉగ్ర

విశాలాంధ్ర కనిగిరి : రాబోయే ఎన్ని కల్లో వైసీపీ ఓటమి భయంతోనే టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించారని తెలి పారు. సోమవారం చంద్రబాబు నాయు డు అక్రమ అరెస్టుకు నిరసనగా కనిగిరి అమరావతి గ్రౌండ్ జరుగుతున్న నిరసన దీక్షలు 27వ రోజుకు చేరుకు న్నాయి. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని వైసీపీ పాలనపై విసిగి చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సాని కొమ్ము తిరుపతిరెడ్డి , కందుల వెంకట సుబ్బయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, మారెళ్ల మల్లికార్జున దేవిరెడ్డి రాజారామిరెడ్డి, ఫిరోజ్, గుడిపాటి ఖాదర్, అహమ్మద్ ,అంజిబాబు, చింతలపూడి తిరుపాలు, మాలపాటి ఓబుల్ రెడ్డి, మిన్ను, కరణం అరుణమ్మ, వహీదా, నారాయణమ్మ, తులసి, దొరసాని, వెంకటలక్ష్మి, స్వప్న, నీరద, సలోమీ కనిగిరి మహిళా కార్యకర్తలు, కనిగిరి టీడీపి నాయకులు తాత పూడి జాన్సన్, శరత్ బాబు, బ్రాక్, తెలుగు దేశం కార్యకర్తలు నాయ కులు పాల్గొన్నారు. నంబుల వెంకటేశ్వర్లు, గార్లపాటి రమణయ్య, కుక్కపల్లి నరసింహులు, మాలపాటి ఓబుల్ రెడ్డి, కొండా కృష్ణ రెడ్డి, వీరంరెడ్డి నాగిరెడ్డి, ఇట్టే కోటయ్య కొండయ్య,శ్రీను పాల్గొన్నారు.

పేదవాడు అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదు

సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీటీసీ నారాయణస్వామి

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి పాల్గొని వైద్యులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్క పేదవాడు ఇబ్బందులు పడకూడదని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. అలానే సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్ద వైద్యం అందించాలని జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి అన్నారు. అలానే ఈ వైద్య శిబిరంలో రోగులకు మేలైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు తగిన సూచనలు చేశారు.అనంతరం ఎంపీటీసీ కూడా వైద్య పరీక్షలు చేయించుకొని వారి చేతుల మీదుగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ ఎస్.హరిబాబు,ఎంపీడీవో జీవీ కృష్ణారావు,వైద్య సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ దేవస్థానం పాలక మండలి సమావేశంలో శిద్ధా సుధీర్ కుమార్

విశాలాంధ్ర - ఒంగోలు : తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశం టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అధ్యక్ష తన సోమవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగింది. సమావేశంలో టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా విజ్ఞప్తుల దినానికి 17 వినతులు

విశాలాంధ్ర కనిగిరి : కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల దినానికి 17 వినతులు వచ్చినట్లు ఆర్డీవో తోట అజయకుమార్ తెలిపారు. కనిగిరి మండలం నుంచి మూడు వినతులు, సిఎస్పురం రెండు, కొనకలమెట్ల రెండు, హనుమంతునిపాడు ఐదు, పామూరు నాలుగు, మర్రిపూడి మండలం నుంచి ఆరు వెనతులు వచ్చాయి. వీటిని సత్వరమే పరిష్కరిస్తానని అర్జీదారులకు ఆర్డిఓ అజయ్ కుమార్ హామీ ఇచ్చారు.

పేదలకు మరింత చేరువగా వైద్యం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

విశాలాంధ్ర ముండ్లమూరు: పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని వేముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో ఎస్విఎల్ హనుమంతరావు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఆమె అన్నారు. ప్రజల ఆరోగ్యం తమ బాధ్యతగా భావించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని ఆమె అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని ఆమె తెలిపారు. వ్యాధులతో బాధపడుతున్నప్పటికీ ఆర్థిక స్తోమత లేక ఇంటికే పరిమితమైన నిరుపేదలకు ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ వైద్య శిబిరానికి ఒంగోలు రిమ్స్ స్పెషలిస్ట్ వైద్యులు శ్రీదేవి ,వెన్నెల హాజరై వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరానికి కంటి వైద్యులు నరసింహారావు హాజరై కంటి పరీక్షలు పరీక్షించారు. ఈ వైద్య శిబిరానికి మారెళ్ళ ముళ్ళమూరు వైద్యాధికారులు సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఎం జాస్మిన్లు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరానికి 475 మంది హాజరై నారని వారందరికీ వైద్య పరీక్షలునిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసరావు, సూపర్ వైజర్ పి సుబ్బారావు, డిజిటల్ అసిస్టెంట్ ఇజ్జగిరి వీరబ్రహ్మం,హెచ్ వి కన్యా కుమారి, హెల్త్ అసిస్టెంట్ ఎం ప్రసాద్, ఫార్మసిస్ట్ కె యుగంధర్, ల్యాబ్ టెక్నీషియన్ నాగార్జున, ఏఎన్ఎం హిమబిందు, ఎం ఎల్ హెచ్ పి తదితరలు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న దద్దాల

బహిరంగ సభలో పాల్గొన్న జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: విజయవాడలోనే ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న వైసీపీ ప్రతినిధుల సమావేశంలో కనిగిరి నియోజకవర్గ పరిధిలోనే ఉన్న హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ, వెలిగండ్ల మండల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి,కనిగిరి మండల జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, కల్లూరి రామిరెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి,కోయిలంపాడు షేక్ బుజ్జి,పామూరు మండల వైసీపీ నాయకులు అంబటి కొండారెడ్డి తదితరులు పాల్గొని 175 కి 175 సీట్లు సాధిస్తాం అనే ప్లే కార్డును వాళ్లు ప్రదర్శించడం జరిగింది.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కంభం: కంభం స్థానిక పార్కు వీధి ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంఈఓ-2 శర్వాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులు, సౌకర్యాలు, జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజనాల నిర్వహణ,త్రాగునీరు, పారిశుధ్య అంశాలు, విద్యార్థిని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మరియు ఉపాధ్యాయుల బోధనా తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకనం-2 జవాబు పత్రాలను పరిశీలించి, సెల్ఫీ విత్ టాపర్స్ కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులతో స్వీయ చిత్రాలను తీసుకున్నారు.అన్ని తరగతులలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రశంసిస్తూ నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎంఈఓ శర్వాణిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

తురకపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర తాళ్లూరు:- మండలంలోని తురకపాలెం గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గురువారెడ్డి ఈ కార్యక్రమానికి ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామాలలో ప్రజల ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని వివిధ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలను గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన వైద్య సలహాలు ఇవ్వడమే కాక ఉచితంగా మందులు పంపిణీ చేసి ఆరోగ్యాన్ని కాపాడే దిశగా వైద్య సిబ్బంది కృషి చేస్తారని తెలిపారు . ఈ సందర్భంగా 440 మందిని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .గ్రామ సర్పంచ్ గురువారెడ్డి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ కే ఖాదర్ మస్తాన్ బి, మరో వైద్యులు డాక్టర్ రాజేష్ యాదవ్ ,తూర్పు గంగవరం వైద్యశాల వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రణవి, డాక్టర్ లీల మెలోర్డ్ ,మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వీఆర్వో చంద్ర, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

15 సంవత్సరాలకు పైబడిన అందరూ అర్హులే

విశాలాంధ్ర - ఒంగోలు : నవంబర్ 15 నుండి డిసెంబర్ 21 వ తేదీ వరకూ జరగబోయే 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలకు సంబంధించి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు పంపించిన శాంపిల్ క్రీడా పరికరాలను కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సోమవారం పరిశీలించడం జరిగింది. ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఐదు స్థాయిలలో జరగబోతున్నాయి. గ్రామ, వార్డ్ సచివాలయం స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి వరకు ఐదు స్థాయిలలో నిర్వహించబడుతుంది. ఇందులో కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్ మరియు షటిల్, బ్యాడ్మింటన్ అను ఐదు విభాగాల్లో సదరు క్రీడలకు 15 సంవత్సరాలకు పైబడిన అందరూ అర్హులే. (అప్పర్ ఏజ్ లిమిట్ లేదు.) సదరు వ్యక్తులు సచివాలయం పరిధిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా ఆన్లైన్ నందు రిజిస్టర్ కావొచ్చు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ క్రీడా పరికరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుంది. బేసిక్ కిట్లు, ప్రొఫెషనల్ కిట్లు గా పూర్తి నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉన్న క్రీడా పరికరాలు అందుబాటులోకి తెస్తున్నారు. సదరు క్రీడా పరికరాలు అత్యంత భద్రంగా డా.పి.ఆనంద్ మిని స్టేడియం, ఒంగోలు నందు బధ్రపరచమని జిల్లా కలెక్టర్ వారు ఆదేశించారు. సదరు క్రీడా పరికరాలు గ్రామ స్థాయి, మండల స్థాయి లకు పంపించేంతవరకూ అత్యంత జాగ్రత్త వహించాలని, సదరు క్రీడా పరికరాలు అందుకున్న సమాచారాన్ని 'శాప్' అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన కలక్టర్ గారి అడుదాం ఆంధ్ర శాంపిల్ క్రీడా పరికరాల పరిశీలన కార్యక్రమంలో స్టెప్ సీఈఓ, శ్రీ ఎం.వి.యస్. లోకేశ్వరరావు మరియు చీఫ్ కోచ్ శ్రీమతి రాజరాజేశ్వరీ పాల్గొన్నారు.

డ్రైవర్ రాజా హుస్సేన్ గుండె పోటుతో మృతి

విశాలాంధ్ర-కంభం: కంభం అర్బన్ కాలనీలో నివాసం వుంటున్న రాజా హుస్సేన్ (65)సోమవారం తెల్లవారు జామున సుమారు 3గంటల ప్రాంతంలో తన నివాసంలో గుండెపోటుతో మరణించారు.వైద్యులు పరీక్షించి గుండె పోటుతో మరణించారని నిర్ధారించారు. మరణ వార్త సమాచారం తెలుసుకున్న మార్కాపురం కిట్స్ కాలేజ్ కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య కంభం అర్బన్ కాలనీలోని డ్రైవర్ రాజా హుస్సేన్ నివాసంలో పార్థీవదేహానికి సంతాపం తెలిపి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మనోధైర్యాన్నిచ్చారు

అగ్నిప్రమాదంలో పశువులు మృతి

విశాలాంధ్ర -రేపల్లె : అగ్నిప్రమాదం సంభవించి పశువులు మృతి చెందిన సంఘటన మండలంలోని మైనేనివారి పాలెంలో జరిగింది. సేకరించి వివరాల ప్రకారం చాట్రాగడ్డ పంచాయతీ పరిధిలోని మైనేనివారిపాలెంలో రైతు తన కున్న పశువులకు దోమలు కుట్టకుండా ఉండేందుకు ఆదివారం సాయంత్రం పొగ వేశాడు. ప్రతిరోజు పొగ వేసే విధంగా ఆదివారం రాత్రి కూడా గడ్డి వెలిగించి పడుకున్నారు. గడ్డి క్రమంగా కాలుతూ పెద్ద మంటలు చెలరేగి పశువుల సావిడికి వ్యాపించాయి. అయితే రైతు నిద్రలో ఉండడంతో పాకలో కట్టివేసిన మూడు చూడు గేదలు నాలుగు గొర్రెలు, కోళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ప్రమాద ధాటికి కట్టి వేసిన పశువులు కాలిపోయి అలాగే చనిపోయాయి. విషయం తెలుసుకున్న రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ అధికారులు ఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. పశు వులకు ఉన్న ఇన్సూరెన్స్ ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

ప్రకృతి వ్యసాయ పద్దతి లోపీఎండీఎస్ కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర. సింగరాయకొండ : మండలం బింగినిపల్లి యూనిట్ కలికివాయ గ్రామంలో రైతు భరోసా కేంద్రములో గ్రామంలోని ఎస్సీరైతులకు గ్రామ సర్పంచ్ మండల వ్యవసాయశాక ఏవో ఆధ్వర్యంలో ఎస్సీ రైతులకు పీ ఎండిఎస్ కిట్స్ పంపిణి చేశారు నవ దాన్యాలు ప్రతి రైతు వారి పొలాలలో వేసుకొని వాటి వల్ల ప్రయోజనం పొందాలని ఎం ఏ .ఓసుదాకర్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎస్ డి ఏ. ఏ.వెంకటరమణ మాట్లాడుతూ నవ దాన్యాలు ప్రధానపంట వేసె 45 రోజులు ముందు మీపొలములో దుక్కి చేసి వాటిలో నవ దాన్యాలు వేసి 45 రోజులు పెంచి బాగా పూత దశలో వాటిని బాగా కలయ దున్నాలి ఆతరువాత ప్రధాన పంటలు వేసుకోవాలి అలాచేయడం వల్ల భూరీమిలో సూక్ష్మ జీవులు వృద్ధి చెంది ఫలితంగా భూమిలో జీవన ద్రవ్యము ఏర్పడును భూమి సారవంతమగును వేసిన పంటలుకు మొక్కకు మొక్కలు ఆరోగ్యాంగా వేపుగా పెరిగి తక్కువ పెట్టు బడితో అధిక దిగుబడులు పొందుతారని తెలిపారు. ఈ కార్య క్రమానికి హాజరైనవారు గ్రామ సర్పంచ్ వి ఏ ఏ శారద లీడ్ ఫార్మర్ దాసరి నాగసుమతి రైతులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో జగన్ పైశాచిక ఆనందం

రిలే దీక్షలో మాట్లాడుతున్న పాపారావు

విశాలాంధ్ర దర్శి :- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుల తో జగన్ పైచాచి చి కానందం పొందు తున్నారని దర్శి మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు అన్నారు. దర్శి పట్టణంలో 26వ రిలే నిరాహార దీక్షల లను మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ప్రారంబించారు.ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, పార్లమెంట్ ఉపాధ్య క్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తెలుగు మహిళా అధికార ప్రతినిధి శోభారాణి, ఐటిడిపి ఛాంపి యన్ సందు రామయ్య, పార్టీ నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, కిలారి కొండయ్య, కాట్రాజు నాగరాజు, పారా గాలెయ్య, దామా కృష్ణ, పిన్నిక రమేష్ వెంకటరామయ్య, నారపుశెట్టి మధు, ఆకుల వెంకట్రావు, వెలుగొండా రెడ్డి, కల్లూరి సుబ్బు, బాలకృష్ణ, కల్లూరి శ్రీను, ఆళ్ళ శ్రీను, గురవరావు, శ్రీను, వెంకటేశ్వర రెడ్డి, బత్తిన సుబ్బారావు, జనసేన నాయకులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతినిధుల సభకు జెడ్పీటీసీ గుంటక.

విశాలాంధ్ర-వెలిగండ్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతినిధుల సభకు ప్రకాశం జిల్లా జెడ్పీటీసీ సంఘం అధ్యక్షులు, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ తీసుకోబోయేటువంటి నిర్ణయాలకు నాయకులు సమయం పాటిస్తూ 2024లో పార్టీ అధికారంలో తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కష్టించి పనిచేయాలని వైసీపీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకులందరూ దిశా నిర్దేశం చేశారని తెలిపారు.

గొట్లగట్టులో నీటి కోసం రోడ్డు ఎక్కిన మహిళలు

విశాలాంధ్ర కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు లో నీ ఎస్సీ కాలనీలో పలు ప్రాంతాలలోనీటి సమస్య తీర్చాలని కోరుతూ కాలనీ వాసులు గ్రామస్తులు మహి ళలు నంద్యాల ఒంగోలు రహదారిపై బైఠాయించి నిరసనకు చేపట్టారు ఈ సందర్భంగా కాలనీలో చేతి పంపుల్లో నీరు రాక ఇబ్బంది పడుతున్నామని అంతే కాకుండా కాలనీ ఏర్పడినప్పుడు నుంచి నీటి సమస్య కాలనీలో సిమెంట్ రోడ్ లేవు సైడు కాలువలు లేవు విద్యుత్ సక్రమంగా ఉండదు అంటూ పెద్ద ఎత్తున మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు దీంతో ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది సమాచారం తెలుసుకున్న ఎస్సై బ్రహ్మనాయుడు ధర్నా వద్దకు చేరుకొని నచ్చజెప్పేందుకు ప్రయత్నించిన వినుకొండ నిరసన తెలిపారు దీంతో స్పందించిన ఆర్ డబ్ల్యు ఎస్ఏ ఈ నారాయణస్వామి ధర్నా వద్దకు చేరుకొని ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని వారికిసర్ది చెప్పి నిరసన విరమింప చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష. ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష

విశాలాంధ్ర పెద్ద దోర్నాల: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంపీడీవో నాసర్ రెడ్డి తెలిపారు చిన్న దోర్నాల ఎంపీ కు లద్దు పాఠశాల ఆవరణలో సోమవారం సురక్ష క్యాంపు శనిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాసర్ రెడ్డి, తాసిల్దార్ ఏ వేణుగోపాలరావు, మరియు అధికారులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులు పిల్లలు యువతీ యువకులు ఇలా ప్రతి ఒక్కరికి ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరిం చేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో జరిగే సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పల్లెలు కాలనీల్లోని ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్ట్ వైద్యులు వచ్చి వైద్యం చేయటం రాష్ట్రంలో మునిపెన్నడూ చూడలేదన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 3255 వ్యాధులకు ఉచిత వైద్యం అందుతుందని అన్నారు. అందరికీ ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు పరుస్తూ ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిరస్థానాన్ని సంపాదించారని అన్నారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాలలో వైద్యాధి కారులు ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన వైద్యం అందించడమే కాక, అవసరం అయితే ఆరోగ్యశ్రీ ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించడానికి కృషి చేయడం జరుగుతు ందని అన్నారు. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావించి ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శ సునీత, చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్, డాక్టర్ సాయి ప్రశాంతి, కొర్రపోలు వైద్యాధికారి శంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అంగన్వాడి సూపర్వైజర్ భార్గవి, ఆరోగ్య మిత్రులు రాంబాబు, వై. సి. పి. నాయకులు, గ్రామ వై.సి. పి. నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో స్పందన కార్యక్ర మంలో వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించడా నికి చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీఓపెన్ స్పందన అర్జీల విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల్లో రీఓపెన్ అర్జీలు ఉన్నాయని వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్ ,సి.పి.ఓ భరత్ కుమార్,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మధన్ మోహన్ శెట్టి ,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్ ,జిల్లా రవాణా శాఖ అధికారి ఏ.చంద్రశేఖర్ రెడ్డి,మత్స్య శాఖ జె.డి సురేష్,పౌర సరఫరాల శాఖ డి.ఎస్.ఓ విల్లేమ్స్, డి.ఎం శ్రీలక్ష్మీ,బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్ , తదితరులు పాల్గొన్నారు.

కారు ద్విచక్ర వాహనం డి యువకునికి గాయాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు: మండల కేంద్రమైన ముళ్ళమూరులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు అయ్యాయి. విజయవాడ నుండి ప్రొద్దుటూరు వైపు వెళుతూ మార్గ మధ్య మైన ముండ్లమూరులోని ఎస్సీ కాలనీ వద్ద ద్విచక్ర వాహనంపై వెళుతున్న యువకుడు కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బ తినగా ద్విచక్ర వాహనం నుజ్జు నుజ్జు అయినది. స్వల్ప గాయాలు కావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఈ కేఎంఎస్ మరియు ఎఫర్ట్ సంస్థల ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర -పెద్ద దోర్నాల: ఈ కేఎంఎస్, మరియు ఎఫర్ట్ సంస్థల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలోని జడ్పీఎస్ హైస్కూల్ నందు బాలికలకు సైకిల పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద బొమ్మలాపురం దోర్నాల మండలం నందు ఈకేఎంఎస్ యూఎస్ఏ, పీజీఎస్ ఎఫ్, ఎఫర్ట్ సంస్థల సహకారంతో బాలికలకు 30 సైకిలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు జేవి మోహన్ రావు, జెవి అనురాధ, మరియు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని తెలియ జేశారు. మరియు పాఠశాల చైర్మన్ గండి వీరయ్య, మరియు ఏరియా కోఆర్డినేటర్ జిగీష, మరియు మండల ప్రతినిధి ఏ జగన్ మోహన్ రెడ్డి, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం సద్వినియోగం చేసుకోవాలి



వృద్ధులతో మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ యాదల అశోక్ బాబు

విశాలాంధ్ర నాగులుప్పలపాడు :- జగనన్న ఆరోగ్య సురక్ష పథకమును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య శ్రీ రాష్ట్ర ప్రత్యేక అధికారి డాక్టర్ యాదల అశోక్ బాబు సూచించారు సోమవారం కొత్తకోటలో నిర్వహిం చిన జగనన్న ఆరోగ్యసురక్ష మెడికల్ క్యాంపును ఏపీ ఆరోగ్య శ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు లేని కారణంగా వైద్యం చేయించు కునే విషయంలో ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు.ఆర్థోపెటిక్ గుండె సంబంధ వ్యాధులు డయాలసిస్ సాధారణ వైద్య సేవల డాక్టర్లతో మాట్లాడి మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలకు అవసరమైన వైద్యాన్ని అందించాలని సూచించారు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇంటి వద్ద వైద్యం అందించేలా జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరూ ఉచిత వైద్యం పొందటం తనకెంతో సంతోషంగా ఉందన్నారు సురక్ష పథకం మెడికల్ క్యాంపులో ఏడు రకాల వైద్య సేవలు ,172 రకాల మందులతో పాటు ఉచిత వైద్యం,సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్ద ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తూ స్టాండర్డ్ కలిగిన మందులను కూడా అందజేయడం జరుగు తుంద న్నారు. దేశ చరిత్రలో వైద్య రంగంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేద వాడి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.45 రోజుల పాటు సాగే ఈ మెడికల్ క్యాంపులో అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కార్పొరేట్ హాస్పిటల్లో చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కంటి సంబంధిత వ్యాధులకు అక్కడికక్కడే పరిష్కారం చూపుతూ వారికి అవసరమైన కళ్లజోళ్ళు సర్జరీలు కూడా చేసే వీలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. అంగన్వాడీలు ఏర్పాటు చేసిన జగనన్న పౌష్టికాహారం ఏపీ ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు. గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు సీఎం వైఎస్ జగన్మో హన్ రెడ్డి గతంలో కంటే మెరుగ్గా క్వాలిటీ పౌష్టికాహారం అందిస్తున్నారని అన్నారు.

వృద్ధులకు అన్నదానం కార్యక్రమం

పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేస్తున్న నాగిరెడ్డి

విశాలాంధ్ర దర్శి:- దర్శి పట్టణం లోని సాయి వృద్దాశ్రమం లోని వృద్ధులకు దర్శి నటరాజ్ జ్యూలర్ షాప్ యజమాన్యం కొత్త మారం నాగిరెడ్డి విజయ లక్ష్మి ల తేజస్విని అమర్ నాథ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దర్శి శిరిడి సాయిబాబా వృద్దాశ్రమంలో వృద్ధులకు అన్నదానము పండ్లు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు మాట్లాడు తు దాతల సహకారం తో వృద్ధ ఆశ్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం వారి కుటుంబ సభ్యులు పులి అంజిరెడ్డి మరియు ఆశ్రమ నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.